


సోమవారం 22 సెప్టెంబర్ 2025 పేజీలు : 10

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను అన్నారు. సిద్దిపేట పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు బెజ్జంకి పోలీసు స్టేషన్ పరిధిలోని మండలంలోని కల్లేపల్లి గ్రామంలో పోలీసు కళాబృందం వారిచే "కనువిప్పు కార్యక్రమం" నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, ఎస్ఐ బోయిని సౌజన్య మాట్లాడుతూ, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తతో ఉండాలని, సెల్ ఫోన్ లో అనవసర యాప్ లు, లింక్ లు ఓపెన్ చేయవద్దని తెలిపారు.

# ఆడబిడ్డలు సుఖశాంతులతో వర్ధిల్లాలి

## రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

ఆడబిడ్డలు సుఖశాంతులతో వర్ధిల్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. ఆదివారం రోజున ఎంగిలి పూల బతుకమ్మ పండుగ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలతో మాట్లాడి అభిమానులతో సెల్ఫీ ఫోటో దిగి అలరించారు.





# అక్కున చేర్చుకున్న చింతమడక

## ఆడబిడ్డకు అండగా నిలిచిన పుట్టినూరు

## అడుగడుగున జననీరాజనం

## బతుకమ్మ సంబరాల్లో కవిత

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 21:**
ప్రత్యేకమైన పరిస్థితుల్లో పుట్టిన ఊరు చింతమడక లో అడుగుపెట్టిన తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత ను గ్రామం అక్కున చేర్చుకుంది. ఆదివారం తన పుట్టిన ఊరైన చింతమడకలో ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలకు - మిగతా 3లో





# ఎస్టీయూ మండల శాఖ నూతన అధ్యక్షులుగా నారోజు శంకరాచారి

**బెజ్జంకి సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) బెజ్జంకి మండల శాఖ నూతన కార్యవర్గంను ఆదివారం రోజున ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాడ శ్రీధర్, హరిదాసు తెలిపారు. మండల శాఖ నూతన అధ్యక్షులుగా నారోజు శంకరాచారి ప్రాథమిక పాఠశాల బెజ్జంకి, ప్రధాన కార్యదర్శిగా యాలాల రాజమల్లు ఉన్నత పాఠశాల గుండారం, ఉపాధ్యక్షులుగా ఉంద్రాళ్ళ తిరుపతి, కె.సతీష్, ఎం.శ్రీనివాస్, ఎం.తిరుమలేష్, నర్సయ్య, కార్యదర్శులుగా ఎం.రమేష్, ఎస్.శేఖర్ జె.శ్రీనివాస్, పి.రాజు, వి.చందు, ఆర్థిక కార్యదర్శిగా ఎండీ షాబుద్దీన్, సభ్యులుగా పి.సుచరిత, ఐ శ్రీవిద్య, జిల్లా కౌన్సిలర్లుగా వడ్లకొండ శ్రీనివాస్, రామంచ రవీందర్ లను ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాడ శ్రీధర్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పాటుపడుతూ, ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని, బడుగు బలహీన వర్గాల పిల్లలకు విద్యను అందించాలని, నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రభుత్వం వెంటనే సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పీఆర్సీ అమలు చేయాలని, బకాయి డీఏలను వెంటనే ప్రకటించాలని, ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయున్ని కేటాయించాలని కోరారు. నూతన అధ్యక్షులు నారోజు శంకరాచారి మాట్లాడుతూ, పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, సంఘ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.



నా రోజు శంకరాచారి
అధ్యక్షులు STU బెజ్జంకి



యాలాల రాజమల్లు
ప్రధాన కార్యదర్శి STU
బెజ్జంకి



STU బెజ్జంకి మండల శాఖ కార్యవర్గం
2025-27

# మల్లుపల్లి లో ఘనంగా బతుకమ్మ సంబురాలు





... బహుజన బతుకమ్మ వ్యవస్థాపకురాలు విమలక్క

**మిరుదొడ్డి, సెప్టెంబర్ 21,( ప్రజా జ్యోతి ) :** అన్ని వర్గాల ప్రజలను ఏకం చేయడంతో పాటు పర్యావరణాన్ని కాపాడటమే బహుజన బతుకమ్మ ముఖ్య ఉద్దేశ్యమని బహుజన బతుకమ్మ వ్యవస్థాపకురాలు విమలక్క అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం మల్లుపల్లి గ్రామంలో బహుజన బతుకమ్మ సంబరాలను ఆనందంగా బతుకమ్మ ఆటలు ఆడారు. మహిళలతో కలిసి విమలక్క పాటలు పాడుతూ బహుజన బతుకమ్మ నేపథ్యాన్ని వివరించారు. సమ సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో, ప్రకృతి సిద్ధంగా లభించే రకరకాల పూలను ఒకచోట బతుకమ్మగా పేర్చి పూజించడం జరుగుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు సైతం బతుకమ్మ వేడుకల్లో పాల్గొనాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలంతా ఏకమై గొప్పగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. పచ్చని పల్లెల్లో మద్యం ఏరులై పారుతుందని మద్యం షాపులను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చెట్లను పెంచడంతో పాటు అడవులను కాపాడాలని గ్రామస్తులకు సూచించారు. బతుకమ్మల తయారీలో ఎక్కడ కూడా కెమికల్స్ తో కూడిన రంగులను వాడవద్దన్నారు. సహజ సిద్ధంగా లభించే పూలతో బతుకమ్మలను తయారుచేసి భక్తిశ్రద్ధలతో పూజించాలన్నారు. గ్రామానికి వచ్చిన బహుజన బతుకమ్మ వ్యవస్థాపకురాలు విమలక్కకు మల్లుపల్లి గ్రామస్తులు బహుజన నాయకులు పలువురు ఘన స్వాగతం పలికారు.

## అక్కున చేర్చుకున్న చింతమడక

-మొదటిపేజీ తరువాయి



రావాలంటూ కోరిన గ్రామస్థుల కోరిక మేరకు ఆదివారం నాడు సిద్దిపేట రూరల్ మండలం చింతమడక కు వచ్చిన కవిత కు ఘన స్వాగతం పలికింది. గ్రామమంతా ఆనందోత్సాహాలతో మునిగిపోయింది. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన ఈ వేడుకలో గ్రామం మొత్తం పూలసందడి, మంగళవాద్యాలతో నిండిపోయింది. కవిత గ్రామానికి చేరుకున్న వెంటనే గ్రామస్తులు పూల వర్షంతో, బాణాసంచాలతో స్వాగతం పలుకగా,అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జై తెలంగాణ నినాదాలు చేశారు. అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి ,గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చిన్న రామ్ ముత్యం నివాసంలో బతుకమ్మను పేర్చి, అక్కడినుండి రామాలయం వరకు భారీ ర్యాలీగా గ్రామస్తులు, మహిళలతో కలిసి వెళ్లారు. రామాలయంలో దర్శనం అనంతరం ఎదురుగా ఉన్న స్కూల్ గ్రౌండ్ లో గ్రామ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి సందడి చేశారు. అనంతరం గ్రామంలోని చెరువులో ఆ బతుకమ్మలను గ్రామస్తులతో కలిసి నిమజ్జనం చేశారు. అంతకుముందు సిద్దిపేట నుండి వచ్చిన ఆమె రాఘవాపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అక్కడి నుండి, లక్ష్మీదేవి పల్లి గ్రామంలో గ్రామ మహిళలు స్వాగతం పలకగా వారితో కొద్దిసేపు బతుకమ్మను ఆడి, చింతమడకకు చేరుకున్నారు. ఆమె వచ్చిన సందర్భంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున ర్యాలీగా స్వాగతం పలికి గ్రామస్తులు గజమాలతో ఆమెను సన్మానించారు.

**సందడి...సందడిగా...**

బతుకమ్మ వేడుకల్లో పాల్గొనేందుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత చింతమడక గ్రామానికి రావటంతో గ్రామంలో పండగ వాతావరణం రెట్టింపు అయ్యింది.అసలు చింత మడక గ్రామానికి వస్తారా రారా అనే సందేహం కూడా కలిగిన పరిస్థితుల్లో కవితకు లభించిన అపూర్వ స్వాగతంతో కవిత అభిమానుల్లో జోష్ ను నింపింది.

**- భావోద్వేగానికి లోనైన కవిత-**

బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న కవిత మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. సొంతూరు చింతమడక గ్రామానికి నేను వస్తుంటే రాకుండా కొంతమంది అడ్డుకున్నారని, ఎన్ని ఆంక్షలు పెట్టిన ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చినందుకు సంతోషంగా ఉందంటూ సంతోషం వ్యక్తం చేశారు.మళ్ళీ మళ్ళీ చింతమడక గ్రామానికి వస్తానని మీరు అండగా ఉంటే భూకంపం సృష్టిస్తామన్నారు.

## ఆడబిడ్డలు సుఖశాంతులతో వర్ధిల్లాలి

**రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**



**హుస్నాబాద్, సెప్టెంబర్ 21( ప్రజా జ్యోతి )** ఆడబిడ్డలు సుఖశాంతులతో వర్ధిల్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. ఆదివారం రోజున ఎంగిలి పూల బతుకమ్మ పండుగ వేడుకలకు హాజరయ్యారు.ఈ సందర్భంగా మహిళలతో మాట్లాడి అభిమానులతో సెల్ఫీ ఫోటో దిగి అలరించారు.అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ పూలతో జరుపుకునే బతుకమ్మ పండుగ మీ అందరి జీవితాల్లో సుఖశాంతులు నింపాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నానని, మీ అందరికీ శుభం జరగాలని కోరుకుంటూ ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. రానున్న సద్దుల బతుకమ్మ పండుగకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయం చైర్మన్ కేడ%శీ% లింగమూర్తి, చిత్తారి పద్మ రవీందర్, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య , కర్ణ కంటి మంజుల , మాజీ కౌన్సిలర్లు ఉన్న లావణ్య సది , వల్లపు రాజు, శ్రీనివాస్, సరోజన, కాంగ్రెస్ నాయకులు బూరుగు కృష్ణస్వామి , అక్కు శ్రీనివాస్, పెరమండ్ల నర్సాగౌడ్, ఠాకూర్ భగవాన్ సింగ్ , రమణ, పూదరి శ్రీనివాస్ గౌడ్, రమేష్, శ్రీకాంత్, సాగర్, నగేష్ , మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మదన్ రెడ్డి, సుహాసిని రెడ్డి చొరవతోనే ఐమాస్ట్ లైట్ల వెలుగులు

ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 21** కౌడిపల్లి మండల కేంద్రంలో జాతీయ ప్రధాన రహదారి 765 (డి) పై గత కొన్ని నెలలుగా ఐమాస్టూ లైట్లు వెలగకపోవడంతో గ్రామం పూర్తిగా అందాకారంగా మారింది చీకట్లో గ్రామస్తులు దుకాణదారులు వాహనదారులు ప్రయాణికులకు తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కొన్నారు.దీంతో మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా హైవే కాంట్రాక్టర్ తో ఇరువురు చర్చించి తిరిగి నూతన హైమాస్ట్ లైట్లు బిగించడం జరిగింది. దీంతో చీకట్ల నుండి ఒక్కసారి వెలుగులతో కౌడిపల్లి వెలిగిపోయింది గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ పెద్దలు నాయకులు కౌడిపల్లి గ్రామస్తులు దుకాణా దారులు, ప్రయాణికులు ఆనందం వ్యక్తపరిచారు.ఈ కౌడిపల్లి మాజీ సర్పంచ్ చిలుముల



వెంకటేశ్వర రెడ్డి,పిఏసిఎస్ వైస్ చైర్మన్ చిలుముల చిన్నంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్తా సంతోష్ కుమార్ నాయకులు మాటూరి శాఖయ్య,తిరుమలేష్, సత్య నారాయణ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో ఎక్స్పో ప్రదర్శన అద్భుతం.

మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి వ్యాఖ్య

ఫోటో ఎక్స్పో లో పాల్గొన్న మెదక్ జిల్లా ఫోటో మరియు వీడియో గ్రఫీ సభ్యులు.

**మెదక్ (ప్రజాజ్యోతి ) సెప్టెంబర్ 21:** దేశంలోనే మూడవ అతిపెద్ద ఫోటో ఎక్స్పోగా అవతరించ్చిందని రాష్ట్ర కార్మిక శాఖ మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకట్ స్వామి కొనియాడారు. ఆదివారం హైదరాబాద్ రాజధాని నగరంలో ఓ కన్వెన్షన్ లో నిర్వహించిన ఫోటోగ్రాఫర్ల పండుగ ఫోటో ఎక్స్పో కార్యక్రమానికి మెదక్ జిల్లా ఫోటో మరియు వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం సభ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ల ఈక్విప్మెంట్లు మరియు నూతన టెక్నాలజీ యొక్క స్టాల్స్ దేశంలోని అనేక ప్రాంతాల నుంచి వచ్చిన కంపెనీలు పాల్గొని వారి యొక్క ఉత్పత్తులను విక్రయించుకోవడం అలాగే ఫోటోగ్రాఫర్లకు వివరించారు. స్థానిక ఎమ్మెల్యేలు ఇతర రాజకీయప్రముఖులు,మీడియా ప్రముఖులు సినీ రంగ దర్శక నిర్మాతలు, కెమెరా నిపుణులు పాల్గొని ఇంత చక్కటి కార్యక్రమం నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర సంఘం అధ్యక్షులు ఎస్కే హుస్సేన్ కార్యవర్గ సభ్యులు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు కంచి ఆనంద్ ప్రధాన సహాయ కార్యదర్శి దాసరి శ్రీధర్ ఉపాధ్యక్షుడు నవ్య రామకృష్ణ , లక్ష్మణ్, జాకీర్ మరియు ఇతర మండలాల నుండి అధిక సంఖ్యలో ఫోటోగ్రాఫర్లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా కార్యవర్గ సభ్యులను రాష్ట్ర సంఘం



సన్మానించారు. మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ మెదక్ జిల్లా కేంద్రంలో ఫోటో భవనం గురించి అడగడం జరిగినది దానికి వారు త్వరలోనే మీ స్థానిక ఎమ్మెల్యేతో చర్చిస్తాను అని తెలిపినారు. దీనికి మంత్రి వర్యులకు జిల్లా సంఘం నుండి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమాన్ని ఫోటో టెక్ అభిమన్యు , ఎడిట్ పాయింట్ ఇండియా ఇప్పలపల్లి రమేష్ ఆర్గనైజర్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వందే భారత్ ఆర్గనైజేషన్ ఎడిట్ పాయింట్ రమేష్ మెదక్ జిల్లా మండల అధ్యక్షులకు ఉత్తమ సేవా పురస్కారం అవార్డులను ప్రధానం చేశారు. మెదక్ జిల్లా సంఘం నుండి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది , ఎక్స్పో రెండవ రోజు మెదక్ మండలం నూతన కమిటీ అధ్యక్షుడు సురేందర్ కార్యదర్శి హరీష్ కోశాధికారి శ్రీకాంత్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సును ఏర్పాటు చేసి ఎక్స్పో విజిట్ చేశారు.

# ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శ్రమదానం

పోతం శెట్టి పల్లిలో రెండవ రోజు చిన్నారులతో ఉట్టి

**కొల్చారం (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 21** : కొల్చారం మండలంలోని పోతంశెట్టి గ్రామంలో ఆదివారం జి డి సి మెదక్ కళాశాలకు చెందిన యూనిటీ వన్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తమ ప్రత్యేక శిబిరంలో యోగాతో తమ దినచర్యను ప్రారంభించి అనంతరం అల్పాహారాన్ని స్వీకరించిన తర్వాత ఫిజికల్ ఎక్సైజ్ నిర్వహించి ఉదయం తొమ్మిది గంటల నుండి రెండు గంటల వరకు శ్రమదాన కార్యక్రమంలో భాగంగా పోతం శెట్టిపల్లి గ్రామంలో గ్రామ ప్రవేశం ద్వారం నుండి దారి పొడవునా




పేరుకుపోయిన చెత్తను పిచ్చి మొక్కలను తొలగించారు . అనంతరం పాఠశాలలో విద్యార్థులచే బతుకమ్మ సంబరాలు చేపట్టారు. చిన్నపిల్లలతో ఉట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సాహిత్య కార్యక్రమాలు నిర్వహించినట్లు ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలను ఎన్ఎస్ఎస్ వాలెంటర్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన

మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దొంతి నరేష్ గౌడ్




**మెదక్ (ప్రజాజ్యోతి ) సెప్టెంబర్ 21:** జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణం నవాబు పేట్ లోని ఆదివారం మెదక్ మిల్లీ అసోసియేషన్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దొంతి నరేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతం వెనుకబడిందని, మిల్లీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ ఉచిత టైలరింగ్ శిక్షణ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగాలని అన్నారు. మీరు ఏ కార్యక్రమం చేసినా మా వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఒమర్ ఖాన్, డాక్టర్ సుజాయత్ అలి సూఫీ, గౌస్ మోహియుద్దీన్, మొయిజుద్దీన్, ఫాజిల్, అబెద్ అలి నద్వి, నసీర్ అహ్మద్, గఫ్ఫార్ నియాజీ, సాధత్ అలి జకీ, రియాజుద్దీన్ జర్నలిస్ట్ , మెదక్ మిల్లీ అసోసియేషన్, జమాత్ ఏ ఇస్లామీ హింద్ మెదక్ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప గాంధేయవాది కొండా లక్ష్మణ్ బాపూజీ

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** తొలి మలి దశ ప్రత్యేక తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప గాంధేయవాది కొండా లక్ష్మణ్ బాపూజీ అని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా పటాన్ చెరు పట్టణంలోని బాపూజీ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మూడు తరాలపాటు అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. జాతికి వారు చేసిన సేవలను భవిష్యత్తు తరాలకు అందించాలన్న సమున్నత లక్ష్యంతో పటాన్ చెరు లో ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన అదృష్టం తనకు దక్కిందన్నారు. బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వంగరి అశోక్ , కంకర సీనయ్య, వెంకటేష్, రుద్రారం శంకర్, పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి రఘురాములు, ధర్మచంద్, పశుపతి, గీతా వెంకట్, మధు, లక్ష్మణ్, కృష్ణ, వర ప్రసాద్, రాములు, కార్యకర్తలు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ జెడ్పిటిసి శేష సాయి రెడ్డి జన్మదిన వేడుకలు

**కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 21** చిలప్ చెడు మాజీ జెడ్పిటిసి చిలుముల శేష సాయి రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మండల కేంద్రమైన కౌడిపల్లి లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు, స్నేహితులు మధ్య వేడుకగా ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలకు నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మదన్ రెడ్డి స్వగృహంలో శేష సాయి రెడ్డికి మదన్ రెడ్డి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నర్సాపూర్ నియోజకవర్గం నుండి అన్ని మండలాల ముఖ్య కార్యకర్తలు నాయకులు యువకులు అభిమానులు హాజరయ్యారు బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ప్రముఖ సంఘ సేవకుడు బండారి గంగాధర్ తదితర ప్రముఖులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ చిలుముల చిన్నంరెడ్డి, కౌడిపల్లి మాజీ సర్పంచ్ చిలుముల వెంకటేశ్వర రెడ్డి, నాయకులు చంద్రం కృష్ణ గౌడ్ , కౌడా శ్రీనివాస్



గుప్తా ,మాటూరి శాఖయ్య, పుండరీకం గౌడ్, సత్యనారాయణ గౌడ్, శెటయ్య, మోతిలాల్ గౌడ్, కురుమ షేకులు , లక్ష్మణ్, మక్బుల్ వెంకటేశం దొంతుల దుర్గయ్య రాజు చిరంజీవి, రాజు యాదవ్, మల్లేశం, పాండు, స్వామినాయి, వివిధ కుల సంఘాలు నేతలు యువకులు, అభిమానులు బంధువులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# రైతులను దొంగల్లా హౌస్ అరెస్టులు చేయడం సిగ్గుచేటు.

రైతులపై అరెస్టులు ప్రజాస్వామ్యానికి హానికరం.

**కొండాపూర్ ప్రజా జ్యోతి** కొండాపూర్ మండలంలోని గంగారం, శివన్నగూడెం, మోచేపల్లి, మారేపల్లి గ్రామాల్లో ఆదివారం రోజు రైతులను ముందస్తు అరెస్టు చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. రైతులు తమ భూములను రక్షించుకునే ప్రయత్నంలో ఉండగా, ట్రిపుల్ ఆర్ రింగ్ రోడ్ ప్రాజెక్టు కోసం వారి భూముల సర్వే నంబర్లను అనుమతి లేకుండా ఆన్లైన్ అలైన్‌మెంట్‌లో చేర్చినట్టు తెలిపారు. ప్రభుత్వం తమ అవసరాల కోసం రాత్రిపూట హౌస్ అరెస్టులు చేయడాన్ని రైతులు ఖండించారు. “దొంగల్లా హౌస్ అరెస్టులు చేయడం సిగ్గుచేటు” అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు మీడియాతో మాట్లాడుతూ: ప్రభుత్వమే మనలను కాపాడాలి. కానీ అదే ప్రభుత్వం భూముల కోసం మమ్మల్ని అరెస్ట్ చేస్తే ఎవరిని నమ్మాలిలని, ట్రిపుల్ ఆర్ రింగ్ రోడ్ ప్రాజెక్టు ప్రక్రియలో పారదర్శకత లేకపోవడం. బడ




పెట్టుబడిదారుల, వెంచర్ల, ఫామ్ హౌస్ లకు ఉపయోగపడేలాగా, ఈ ప్రభుత్వం కార్పొరేట్ పెట్టుబడిదారులపై చూపుతున్న ప్రేమ రైతులపై లేదన్నారు. రైతుల అనుమతి లేకుండా వారి భూములను ప్రాజెక్టులో చేర్చడం సరికాదన్నారు. రాజ్యాంగబద్ధ హక్కులైన ఆస్తి హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛలను లంఘించడం అని ముందస్తు అరెస్టులు ప్రజాస్వామ్యానికి తగనివి మరోసారి రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ప్రభుత్వాన్ని గద్దె దించే దిశగా ప్రయాణిస్తామన్నారు.

# ఎంగిలి పూల బతుకమ్మతో తొమ్మిది రోజుల బతుకమ్మ సంబరాలకు శుభారంభం

**కొమురవేల్లి, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):** తెలంగాణ సాంప్రదాయ వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ నేడు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ప్రారంభమైంది. మహాలయ అమావాస్య సందర్భంలో ఎంగిలి పూల బతుకమ్మతో తొమ్మిది రోజుల వేడుకలు ఉత్సాహభరితంగా ఆరంభమయ్యాయి. ప్రతిరోజు వేర్వేరు రకాల పూలతో బతుకమ్మలను అలంకరించి, సాంప్రదాయ గేయాలు ఆలపిస్తూ, ఆటలు ఆడుతూ మహిళలు ఈ పండుగలో భాగమవుతారు. తొలిరోజు నైవేద్యంగా నువ్వులు, బియ్యం పిండి, నూకలు, వక్కలు, తులసి దళాలను సమర్పించే ఆచారం కొనసాగింది. గ్రామాల నుంచి పట్టణాల వరకు బతుకమ్మ సందడి అలరారింది. ఆడపిల్లల కేరింతలు, పూల పరిమళాలతో వాతావరణం ఉల్లాసభరితంగా మారింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగ రాష్ట్రవ్యాప్తంగా సాంస్కృతిక కాంతులు విరజిమ్ముతూ ఉత్సవ వాతావరణాన్ని సృష్టించిందని ప్రజలు ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు





# సోదరభావంతో బతుకమ్మ పండుగను దిగ్విజయంగా జరుపుకోవాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్( ప్రజాజ్యోతి), 21 సెప్టెంబర్ :** పూలను పూజించి ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరూ కుటుంబ సమేతంగా ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. బతుకమ్మ పండుగ స్త్రీ శక్తిని ప్రతిబింబించే పండుగగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు. బతుకమ్మలు నిమ్మజ్జనంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లాలో ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో, సోదరభావంతో బతుకమ్మ పండుగను దిగ్విజయంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ కాంక్షించారు.

## నిరుపేదలకు అండగా సీఎం ఆర్ ఎఫ్

**కొల్చారం (ప్రజాజ్యోతి ) సెప్టెంబర్ 21 :** ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిరుపేదలకు అండగా ఉంటుందని. ఆదివారం నాడు నర్సాపూర్



ఎమ్మెల్యే శ్రీమతి వాకిటి సునీత లక్ష్మారెడ్డి సహకారంతో పైతర గ్రామానికి చెందిన బోయినీ నర్సమ్మ కి మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కును బిఆర్ఎస్ పార్టీ నాయకులు. కార్యకర్తలతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మురళి గౌడ్, రాజు గౌడ్, తదితరులు ఉన్నారు.

## అమ్మ భవాని తుల్జాపూర్ దర్శనానికి ప్రతి సంవత్సరం పాదయాత్ర గా బైలుదేరిన ఉట్పల్లి గ్రామస్తులులి

యాత్ర నిర్వాహకులు శరణప్ప అంజిరెడ్డి.

**కల్హే ర్. 21. సెప్టెంబర్ ప్రజా జ్యోతి** .సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గంలోని భక్తుల మొక్కులను




తీర్చుతున్న అమ్మ భవాని తుల్జాపూర్ అమ్మవారి దర్శనం కోసం నాగలగిద్దా మండల ఉట్పల్లి గ్రామంలో గత 11సంవత్సరాలనుండి షార్నప్ప అంజిరెడ్డి ఆధ్వర్యంలో తులాజాపూర్ కి పాదయాత్ర చేస్తున్నారు, గ్రామ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని, ఈ పాదయాత్ర చేయడం జరుగుతుంది, పాదయాత్ర లో ఓం ప్రకాష్ మరియు యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు

- ఘనంగా మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ
- పితృదేవతలకు ఎంత పవిత్రమైన పెత్తర అమావాస్య



**దుబ్బాక సెప్టెంబర్, 21 (ప్రజా జ్యోతి)** పువ్వులను దైవంగా భావించి పూజించే బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతికి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమే బతుకమ్మ సంబరాలు. పితృదేవతలకు ఎంతో పవిత్రమైన మహాలయం అమావాస్యను పెత్తరా అమావాస్యని తెలంగాణ జానపదంగా పిలుస్తారు .అలాంటి రోజున పితృదేవతలకు సమర్పించే పూజలన్నీ వారి ప్రసాదాలుగా భావించబడి ఎంగిలిపూల బతుకమ్మగా మొదటి బతుకమ్మను పిలుస్తారు. ఆదివారం రోజున దుబ్బాక పట్టణంలో మహిళలు తెలంగాణ సాంస్కృతికి అద్దం పడేలా పూల పూల రంగులతో తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మను పేర్చి దుబ్బాక పోచమ్మ ఆలయం వద్ద మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మ ఆటలు ఆడారు. అనంతరం మహిళలు మాట్లాడుతూ... పువ్వులను దైవంగా భావించి పూజించే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి ప్రత్యేకంగా నిలుస్తుంది అన్నారు. నేటినుండి 9 రోజుల పాటు సాగే బతుకమ్మలో ప్రతిరోజు ప్రత్యేకత కూడిన వేడుకలు జరుగుతాయని ఆడపడుచులంతా ఒకే చోట చేరి ఆడి పాడే ఈ పండుగలు ప్రత్యేక ఫలహారాలను ప్రతిరోజు నైవేద్యంగా సమర్పించడం ఎప్పటి నుండో ఆనవాయితీగా కొనసాగుతుందన్నారు. భద్రపాద అమావాస్య అనగా మాల అమావాస్య నుండి ప్రారంభమయ్యే ఈ వేడుకలను చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలు వివిధ రకాల పూలతో అలంకరించి ఒకే చోట సమానంగా చేరి జానపద గీతాలు ఆడుతూ పాడుతూ చెరువులో నిమజ్జనం చేస్తారు. తొలిరోజు ప్రారంభమైన ఎంగిలిపూల బతుకమ్మ అంగరంగ వైభవంగా కొనసాగింది.

# చిత్తు బొత్తు ఆటగాళ్ల అరెస్ట్



**దౌల్తాబాద్, సెప్టెంబర్ 21:** ప్రజా జ్యోతి దౌల్తాబాద్ మండల పరిధిలోని గోవిందాపూర్ గ్రామంలో పోలీసులు చిత్తు బొత్తు ఆటగాళ్లను పట్టుకున్నారు.నమ్మదగిన సమాచారం మేరకు ఆదివారం తెల్లవారు జామున ఎస్సై అరుణ్‌కుమార్ సిబ్బందితో కలిసి దాడి చేసి జూదంలో పాల్గొన్న వారిని అదుపులోకి తీసుకున్నారు.గ్రామంలో చిత్తు బొత్తు ఆట కొనసాగుతోందనే సమాచారంతో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి, వారిని గజ్వేల్ కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. ఇకపై ఇలాంటి అక్రమ జూదాలు మండలంలో ఎక్కడా జరగనివ్వబోమని ఎస్సై అరుణ్‌కుమార్ హెచ్చరించారు. చట్టాన్ని వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

# బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత



మిరుదొడ్డి, సెప్టెంబర్ 21, ( ప్రజా జ్యోతి ) : బాధిత కుటుంబానికి అఖిల రాజ్ ఫౌండేషన్ అండగా నిలుస్తోందని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూకట్ పల్లి ఎస్ఐ తౌడ సత్యనారాయణ తెలిపారు. అక్బర్ పేట్, భూంపల్లి మండలం ఖాజీపూర్ గ్రామానికి చెందిన తాళ్ళపల్లి రాజు ఇటీవల మరణించడంతో విషయాన్ని తెలుసుకున్న ఎస్ఐ తౌడ సత్యనారాయణ ఆదివారం బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఆదుకోవడమే ధ్యేయంగా అఖిల రాజ్ ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. మద్యానికి బానిసైన కొన్ని కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయని, పేద కుటుంబాలు మద్యానికి బానిస కావొద్దని కోరారు. పేద పిల్లల చదువుకు అఖిల రాజ్ ఫౌండేషన్ ప్రోత్సహిస్తోందని హామీ ఇచ్చారు. పేద పిల్లలకు క్రమశిక్షణతో కూడిన చదువు, యువతకు నైపుణ్యం పెంచడానికి ఫౌండేషన్ శక్తి వంచన లేకుండా నిరంతరాయంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బండ చిన్న నర్సింలు, కంకనాల చంద్రం, ఎడవేని లక్ష్మణ్, బిట్ల భాస్కర్, ఇనుప రవి, రాళ్ళ బండి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ




**హుస్నాబాద్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ మండలంలోని మహమ్మదాపూర్ గ్రామంలో ఆదివారం ఏఎంసీ వైస్ చైర్మన్ బంక చందు ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ మేరకు బోయిని రజిత కు 1లక్ష 20వేల, బొల్లి చిన్న వెంకటయ్యకు 60 వేల, కొడవేని రవళికి 14,500 రూపాయల చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మదాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు సంఘ శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి తిరుపతి, పిట్టల క్రాంతి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అలుపెరుగని పోరాటం

**యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ**

**చిత్రాన్ని చిత్రించి ఘన నివాళులు అర్పించిన రామకోటి రామరాజు**

**సబ్బుబిళ్ళ మీద లక్ష్మణ్ చిత్రం చూపరులను ఆకట్టుకుంది**






**రాయపోల్ సెప్టెంబర్21 ప్రజా జ్యోతి** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు తెలంగాణ వాది, బలహీన వర్గాలు స్ఫూర్తి ప్రదాత అయిన కొండా లక్ష్మణ్ బాపూజీ గారి వర్ధంతి సందర్భంగా సబ్బుబిళ్ల మీద చిత్రాన్ని చిత్రించి ఘన నివాలు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ విముక్తికి, ప్రత్యేక రాష్ట్ర సాధనకు ఎనలేని కృషి చేసిన అలుపెరుగని పోరాట యోధుడు, ఉద్యమజీవి కొండా లక్ష్మణ్ గారు అని సేవలను కొనియాడారు.

# ఘనంగా మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ



**దౌల్తాబాద్ సెప్టెంబర్, 21 (ప్రజా జ్యోతి)** తెలంగాణ సాంస్కృతికి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమే బతుకమ్మ సంబరాలు. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మగా మొదటి బతుకమ్మను పేరుస్తారు .ఆదివారం దౌల్తాబాద్ మండల వ్యాప్తంగా మహిళలు తెలంగాణ సాంస్కృతికి అద్దం పడేలా పూల పూల రంగులతో తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మను పేర్చి ఊర్ల మధ్యలో వీధుల మీద పెద్ద ఎత్తున మహిళలు బతుకమ్మ ఆటలు ఆడారు. అనంతరం పువ్వులను దైవంగా భావించి పూజించే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి ప్రత్యేకంగా నిలుస్తుంది అన్నారు. నేటినుండి 9 రోజుల పాటు సాగే బతుకమ్మలో ప్రతిరోజు ప్రత్యేకత కూడిన వేడుకలు జరుగుతాయని ఆడపడుచులంతా ఒకే చోట చేరి ఆడి పాడి చెరువు దగ్గరికి వెళ్లి బతుకమ్మలను నిమజ్జనం చేసి ఒకరికొకరు ఫలహారాలు స్వీకరిస్తారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి



**దౌల్తాబాద్, సెప్టెంబర్ 21:** ప్రజా జ్యోతి దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఆదివారం మార్కెట్ సంతలో విషాద ఘటన చోటుచేసుకుంది. రాయపోల్ మండలం తిమ్మక్ పల్లి గ్రామానికి చెందిన పొట్టేళ్ల పెంటయ్య (70) కూరగాయలు కొనుగోలు చేయడానికి మార్కెట్ కు వచ్చాడు. మార్కెట్ లో ఉన్న సమయంలో ఆకస్మికంగా గుండెపోటుకు గురయ్యాడు. అకస్మాత్తుగా కుప్పకూలిన ఆయనను అక్కడే ఉన్న వ్యాపారులు,కొనుగోలు దారులు వెంటనే పరిశీలించగా మృతి చెందాడు.గుండెపోటుతో మరణించినట్టు ప్రాథమికంగా నిర్ధారణ అయింది. ఈ సంఘటనతో మార్కెట్‌లో కొద్ది సేపు కలకలం రేగింది. మృతుడి కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. ఈ సంఘటనపై స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



-సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను



**బెజ్జంకి సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను అన్నారు. సిద్దిపేట పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు బెజ్జంకి పోలీసు స్టేషన్ పరిధిలోని మండలంలోని కల్లేపల్లి గ్రామంలో పోలీసు కళాబృందం వారిచే "కనువిప్పు కార్యక్రమం" నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, ఎస్ఐ బోయిని సౌజన్య మాట్లాడుతూ, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తతో ఉండాలని, సెల్ ఫోన్ లో అనవసర యాప్ లు, లింక్ లు ఓపెన్ చేయవద్దని తెలిపారు. మంత్రాల నెపంతో ఒకరిపై ఒకరు కక్షలు పెంచుకోవద్దని, మూఢ నమ్మకాలు పాటించవద్దని, గుర్తు తెలియని వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. వాహనదారులు విధిగా హెల్మెట్, సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. నకిలీ రుణ యాప్ ల పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు. మోసపూరిత లింకులను ఓపెన్ చేయకూడదని తెలిపారు. రుణాలు ఇస్తామని సెల్ ఫోన్ లో వచ్చే సందేశాలకు దూరంగా ఉండాలన్నారు. ఆన్లైన్లో వస్తువుల కొనుగోళ్లపై జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. నేటి డిజిటల్ ప్రపంచంలో మిమ్మల్ని మీరు రక్షించుకోవాలని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాల ఏర్పాటుకు తోడ్పాలని కోరారు. ఏదైనా సైబర్ నేరం జరిగినట్లయితే వెంటనే 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శంకర్ రావు, ఓదెలు, విపిఒ శ్రీనివాస్, పోలీసు సిబ్బంది, పోలీసు కళాబృందం సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ లో స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి

**హుస్నాబాద్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):** మూడు తరాల ఉద్యమ నాయకుడు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన తెలంగాణ గాంధీ కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం పట్టణ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ ఉద్యమంలో స్వాతంత్ర సంగ్రామంలో, ఉప్పు సత్యాగ్రహం లో, క్విట్ ఇండియా ఉద్యమంలో, ముల్కీ నిబంధనలకు వ్యతిరేక ఉద్యమంలో, 1969లో మొదలైన తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమాలలో చురుకుగా పాల్గొని తెలంగాణ జాతిని సంఘటితం చేసి ప్రజలను చైతన్య పరచాడని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు వడ్డేపల్లి వెంకటరమణ కొనియాడారు. సుమారు 17 సంవత్సరాలు ఎమ్మెల్యేగా మూడుసార్లు కేబినెట్ మంత్రిగా అపారమైన అనుభవాన్ని పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బూర్ల రాజయ్య, కోమటి సత్యనారాయణ తెలిపారు. పదవుల కన్నా తెలంగాణ సాధన ధ్యేయంగా పనిచేసిన నిజాయితీ, నిబద్ధత కలిగిన నిక్కార్సైన రాజకీయ వేత్త బాపూజీ జీవిత చరిత్ర నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.తను సంపాదించిన మొత్తంలో 75



శాతం ప్రజల కోసమే ఖర్చు చేసిన సేవ తత్పరునీ విగ్రహ స్థాపనకు ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయవలసిందిగా పద్మశాలి ప్రొఫెషనల్ అండ్ అఫీషియల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల భగవాన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కోమటి స్వర్ణలత, దూడం నాగభూషణం, వడ్డేపల్లి లక్ష్మయ్య, గుల్లపల్లి కన్నయ్య, బూర్ల సత్యనారాయణ, చింతకింది శ్రీనివాస్, వెంకటనారాయణ, బుర్ల భాస్కర్, శ్రీనివాస్, వడ్డేపల్లి బాలయ్య, నరసింహస్వామి,పాము రాజన్న, రాజు, రాయమల్లు, నారాయణ, సుదర్శన్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఆయన కలల తెలంగాణను కాపాడుకోవడం మన బాధ్యత

పద్మశాలి సంఘం అధ్యక్షుడు కొండబత్తిని రాజలింగం



**కోహెడ, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)** తెలంగాణ స్వతంత్ర సమరయోధులు, మూడు దశాబ్దాల పాటు తెలంగాణ కోసం పోరాడిన తెలంగాణ జాతిపిత ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షుడు కొండబత్తిని రాజలింగం మాట్లాడుతూ, బాపూజీ తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన కలల తెలంగాణను కాపాడుకోవడం మన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మహిళా అధ్యక్షురాలు గోవిందు సావిత్రి, మండల నాయకులు గాజుల రాజేశం, ఆకుపత్తిని భూమయ్య, మాజీ అధ్యక్షులు గోవిందు సురేష్ (బి.సి. నేత), కోశాధికారి గాదసు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు నరాల శ్రీకాంత్, కొండబత్తిని సతీష్, గాజుల శంకర్, వడ్డేపల్లి రాజేంద్రప్రసాద్, వడ్డేపల్లి రామకృష్ణ ,గౌడ సంఘం జిల్లా నాయకులు ముంజ సదానందం, దళిత సంఘం జిల్లా నాయకులు మంద మల్లేశం, యాదవ సంఘం నాయకులు ముత్త కనకయ్య, మేర సంఘం అధ్యక్షులు చేగురి నారాయణ తదితరులు పాల్గొని బాపూజీ సేవలను స్మరించారు.

# దసరా సెలవుల్లో పాఠశాలల తరగతులు నిర్వహిస్తే దాడులు తప్పవు

- ఏఐఎస్ఎఫ్ చేర్యాల మండల సమితి హెచ్చరిక



**చేర్యాల సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక బతుకమ్మ-దసరా పండగల సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలకు సెలవులు ప్రకటించగా కొన్ని ప్రైవేటు పాఠశాలలు అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తూ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తే పాఠశాలలపై దాడులు చేయక తప్పదని అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ చేర్యాల మండల కార్యదర్శి ఎస్.కే యాసిన్ హెచ్చరించారు. ఆదివారం చేర్యాలలోని వివిధ ప్రైవేట్ పాఠశాలలను సందర్శించిన అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి సాంస్కృతిక సాంప్రదాయానికి ప్రతీకైన బతకమ్మ దసరా సెలవులను ప్రభుత్వం ప్రకటించిందని కానీ కొన్ని పాఠశాలలు ప్రత్యేక తరగతుల పేరుతో విద్యార్థులను పాఠశాలకు రప్పించి తరగతులు నిర్వహించడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు తరగతులు నిర్వహిస్తే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాలపై దాడులు నిర్వహిస్తామని హెచ్చరించారు. వెంటనే విద్యాశాఖ అధికారులు వివిధ ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు హెచ్చరికలు జారీ చేయాలని వారు విద్యాశాఖ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల సహాయ కార్యదర్శి పోతుగంటి ప్రశాంత్, చేర్యాల మండల ఉపాధ్యక్షులు గిరిక అభినవ్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# 4 దొంగ నోట్ల గుర్తింపు

- భాను కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు

- దుబ్బాక ఎస్సై కీర్తి రాజు వెల్లడి



**దుబ్బాక సెప్టెంబర్ 21 , (ప్రజా జ్యోతి)** ప్రజలు, మార్కెట్లో, సంతలో, దుకాణాలలో ఏమైనా సామాగ్రి కొనుగోలు చేసినపుడు డబ్బులను జాగ్రత్తగా పరిశీలించాలని దుబ్బాక ఎస్సై కీర్తి రాజ్ సూచించారు. ఆదివారం దుబ్బాక పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ.. దుబ్బాకలో శనివారం సంతలో కూరగాయలు విక్రయించే వ్యక్తి లింగయ్య దగ్గర మూడు 200 రూపాయల దొంగనోట్లు గుర్తించమన్నారు. వివరాలోకి వెళ్తే... సిద్దిపేట కి చెందిన మజీద్, భాను కుమార్ ప్రతి శనివారం దుబ్బాక సంతకు ఆటోలో కూర గాయలను తీసుకు వచ్చి... ఇక్కడ కొంత మంది రైతులకు ఇస్తారు. ఆ రైతులు ప్రజలకు కూరగాయలు అమ్ముతుంటారు. కాగా నిన్న అనగా శనివారం... మజీద్, భానుకుమార్ లింగయ్య అనే రైతు నుండి రాత్రి కూరగాయల డబ్బులు తీసుకుంటున్నాప్పుడు మూడు 200 రూపాయల దొంగ నోట్లను గుర్తించారు. ఈ నోట్లు ఒకే సీరియల్ నెంబర్ తో ఉన్నాయి. విషయం పై లింగయ్య అనే రైతును అర తీయగా కూరగాయలు కొనుగోలు చేసిన ప్రజలు ఇచ్చినట్లు చెప్పాడు. మరో నోటూ ఓ కురుగాయల వ్యాపారి వద్ద గుర్తించినట్లు తెలిపారు. ఆదివారం భాను కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.